# కర్నూలు । నంద్యాల
# వార్త

22 ఫిబ్రవరి , 2025 శనివారం పేజీలు 4


## కిమ్స్ కడల్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇంక్యుబేటర్‌తో కూడిన ప్రత్యేక అంబులెన్స్

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** శిశువులకు ఏమైనా తీవ్రమైన సమస్యలు వచ్చి వారిని పెద్దాసుపత్రికి తరలించాల్సి వచ్చినప్పుడు అంబులెన్స్‌లో తగిన సదుపాయాలు లేక చాల ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి ప్రాణదాతలాంటి ఒక సరికొత్త అంబులెన్స్‌ను కిమ్స్ కడల్స్ ఆసుపత్రి ప్రారంభించడం ఒక పెద్ద నవశకమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కరూ నులులో కిమ్స్ కడల్స్ అసుపత్రిలో కొత్తగా అందుబాటులోకి తెచ్చి అత్యంత అధునాతనమైన నియోనాటల్ అంబులెన్సు సర్వీసులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఆసుపత్రి కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ హెచ్‌ఏ నవీద్ మాట్లాడుతూ నవజాత శిశువుల్లో కొంత మందికి తీవ్రమైన అనారోగ్యం ఏర్పడుతుందని అలాంటి సందర్భాలు ఎంత మారు మూల ప్రాంతంలో తలెత్తినా వాళ్ళను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పెద్ద ఆసుపత్రికి తీసుకురావడానికి ఈ అత్యాధునిక అంబులెన్స్ ఎంతగానో ఉపయోపడుతుందని తెలిపారు. ఇందులో అత్యంత అధునాతమైన ఇంక్యుబేటర్ వెంటిలేటర్ అక్సిజన్ లాంటి సదుపాయాలు ఉన్నాయని వివరించారు. ఆసుపత్రి చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ సేపూరి మాట్లాడుతూ కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు అత్యాధునిక వైద్యసదుపాయాలు రోగులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అందులో భాగంగానే ఇప్పుడు అధునాతమైన అంబులెన్స్‌ను ప్రవేశపెట్టామన్నారు. రాయలసీమ వాసులకు ఇది ఒకవరం లాంటిదన్నారు. దీని వల్ల ఇక నవజాత శిశువులను తరలించాల్సి వస్తే ఏమాత్రం ఇబ్బందిపడాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఇది పిల్లలకు, నవజాత శిశువులకు, గర్భిణిలకు కూడ ఉపయుక్తంగా ఉంటుందని ఆయన వివరించారు.

## టమోటా రైతులను ఆదుకోవడమే చంద్రబాబు లక్ష్యం..!

**- రైతుల నుంచి రూ.8లతో కొనుగోలు : టిడిపి ఇన్‌చార్జ్**



**ఆస్పరి,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** టమోటా రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని బిల్లేకల్లు కూరగయల మార్కెట్ సాయంత్రం సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన రైతులతో ముఖాముఖితో మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజవరపు అచ్చన్నాయుడు కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి టమోటా రైతులను ఆదుకోవాలని, తెలియజేశారన్నరు. ఇతర కూరగాయల పంటలు పెట్టుబడులపై రైతులను అడిగి తెలుసుకున్నారు.టమోటా ధరలు పతనం కావడంతో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రైతుల నుంచి ప్రభుత్వం రైతుల నుంచి రూ.8లతో టమోటా కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్లలో నేరుగా విక్రయిస్తారని, అవసరం మేరకు పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. మన ప్రాంతంలో పత్తికొండ టమోటా మార్కెట్‌లో మార్కెటింగ్ శాఖ అధికారులు టమోటా కొనుగోలు చేస్తారని, చుట్టు ప్రక్కల ప్రాంతాల రైతులు అందరు కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

**రూ.10 వేలు ఆర్థిక సహాయం :** బిల్లేకల్లు గ్రామానికి చెందిన బోయ ఉచ్చిరప్పకు చెందిన గుడిసె ఇటవలే విద్యుత్ షార్స ర్క్యూట్‌కు నిత్యావసర వస్తులతో సహా సర్వం కాలిపోవడంతో టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రభుత్వం గృహాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, నీటి సంఘం చైర్మన్ బసవరాజు, మమాజీ ఎంపిటీసిలు బత్తిని జగన్‌మోహన్, బాబు, శివకుమాఆర్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్‌శాలిసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## హంసవాహనంపై.. ఉత్సవమూర్తులు..!



***మహాశివరాత్రిని పురస్కరించుకోని నవహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహించబడుతున్న బ్రహ్మోత్సవాలు మూడవరోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి.***











**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి21,ప్రభాతవార్త :** అనంతరం మండపారాధనలు, పంచావర ణార్చనలు, జపానుష్టానాలు, నిత్యహోమాలు, రుద్రహోమం, చండీహమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించ బడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు హోమాలు జరిపించబడ్డాయి.

**హంసవాహనసేవ:** ఈ బ్రహ్మోత్సవాలల్లో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు హంసవాహనసేవ జరిపించ బడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారం మండపంలో హంసవవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించ బడ్డాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామొత్సవం జరిగింది. గ్రామోత్సవంలో నాధస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం, కొమ్ము కొయ్యనృత్యం, ముంబాయ్ డోల్ ధిష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కవిత, జాంజ్‌పథక్ (కర్ణాటక డోలు) కాళికానృత్యం,జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, బుట్ట బొమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నంది కోలసేవ, ఢమురకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి అజాద్, శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## తెదేపా కార్యాలయ ప్రజాదర్బారులో అర్జీలు.. స్వీకరించిన మంత్రి బిసి

**: ప్రజల నుంచి పెద్దఎత్తున అందిన అర్జీలు**

**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. ఈ దర్బారులో ప్రజల నుంచి పెద్దఎత్తున అందిన అర్జీలను ఆయన స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధవర్గాల ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించిన మంత్రి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు రాష్ట్రగౌడ్ కార్పొరేషన్ చైర్మన్ సలగలరాజశేఖర్‌బాబు, తదతరులు పాల్గొన్నారు.



## ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు

**- 19వ వార్డులో రూ.64.98 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** నగరంలో ప్రణాళిక బద్ధంగా కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ బి వై రామయ్య, పాణ్యం శాసన సభ్యులు గౌరు చరితారెడ్డి, కమిషనర్ ఎస్ రవీంద్రబాబులు అన్నారు. శుక్రవారం 19వ వార్డు జోహరాపురం రహదారిన రూ.50 లక్షలతో డిస్పోసల్ డ్రైనేజీ నిర్మాణానికి, రాంప్రియనగర్‌లోని పార్కు స్థలానికి రూ.5 లక్షలతో ఆర్‌సిసి ప్లాంక్స్ ప్రహరి నిర్మాణానికి వెంకటాద్రినగర్ నందు రూ.9.98 లక్షలతో సిసి డ్రైన్, కల్వర్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పిస్తాం



**ఆదోని ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఏపీ సిఓ ఎస్ అందరికీ ఉద్యోగస్తులందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. శుక్రవారం ఆప్కోస్ వివిధ డిపార్ట్మెంట్ సంబంధించిన ఉద్యోగస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము నందు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారినీ కలని ప్రతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ గతంలో ఏజెన్సీల ద్వారా ఉద్యోగం చేస్తూ ఉంటే సమస్యలు ఉన్నాయని కాబట్టి ప్రస్తుతం ఆప్కోస్ ద్వారానే వీధులు నిర్వహిస్తున్నామని దీనిని ఇలాగే కొనసాగించడానికీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, వివిధ శాఖల్లో పని చేస్తున్నటువంటి వారందరికీ రెగ్యులర్ లేదా కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించేందుకు ప్రభుత్వం తో మాట్లడి సమస్యలు పరిష్కరిస్తామని, ఈఎస్ఐ, పిఎఫ్ లకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు.

## వైసీపీ నాయకుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** మండలంలోని బత్తులూరుపాడు గ్రామ వైసీపీ నాయకుడు యాతం శివశంకర్‌రెడ్డిని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. యాతం శివశంకర్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామానికి చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుక్ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బత్తులూరుపాడు గ్రామానికి చేరుకుని యాతం శివశంకర్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంట వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, పల్లె రాజేశ్వరరెడ్డి, కుచ్చ ప్రతాప్‌రెడ్డి, అంబటి గిరినాథ్‌రెడ్డి, అంబటి రవి కుమార్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## కృష్ణానది యాజమాన్యం బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలి

**- రాయలసీమసాగునీటిసాధనసమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి**




**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి** కృష్ణానది యాజమాన్యబోర్డును విజయవాడలో ఏర్పాటు చేస్తామన్న ప్రకటనపై రాయలసీమ సాగునీటి సాధన సమితి, ప్రజారైతు సంఘాలు భగ్గుమన్నాయి. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరందించినపుడు ఆ ప్రాంతానికి శ్రీశైలం ప్రాజెక్టుతో అనుబంధం లేనప్పుడు కృష్ణానది యాజమాన్యబోర్డును శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో ఏర్పాటుచేయాలే తప్ప అధికారపార్టీలు వారి స్వార్థం కోసం వెనుకబడిన సీమ ప్రయోజనాలను తుంగలో తొక్కి విజయవాడలో ఏర్పాటుచేయడానికి సిద్ధమైతే ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కేసులకు భయపడి మౌనంగా ఉందని రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి విమర్శించారు. ఇందులో భాగంగా కర్నూలులో బోర్డు ఏర్పాటుచేయాలని కోరుతూ నంద్యాలలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రాయలసీమసాగునీటి సాధనసమితి, ప్రజాసంఘాలు, రైతునాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బొజ్జా మీడియాతో మాట్లాడుతూ 2021లో అప్పటి వైకాపా ప్రభుత్వం కృష్ణానది యాజమాన్యబోర్డును విశాఖలో ఏర్పాటుచేయాలని ప్రకటించినపుడు టిడిపితో సహా అన్ని పార్టీలు రైతుసంఘాలు విజయవాడ వేదికగా కర్నూలులోనే యాజమాన్యబోర్డును ఏర్పాటుచేయాలని తీర్మానం చేసిన అంశాన్ని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత మాట మార్చి విజయవాడలో ఏర్పాటుచేస్తామనడం ఏమిటని ప్రశ్నించారు. ఈనెల 9,10 తేదీల్లో విజయవాడ అఖిలపక్ష సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిరామక్రిష్ణ నాయకత్వంలో అఖిలపక్షనాయకులు కర్నూలులో ఏర్పాటు చేయకపోతే రాయలసీమకు ఉరితాడు వేసినట్లే అని తెలియజేసినా స్వార్థంతో విజయవాడలో ఏర్పాటు చేస్తామనడం పట్ల బొజ్జా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టుకు 1562 టిఎంసిల నీరు రాగా సాగర్‌కు 264టిఎంసిల నీరు దిగువకు వదిలి మిగిలిన నీటిని రిజర్వాయరులో నిల్వ ఉంచాల్సిన ప్రభుత్వం 1200టిఎంసిల నీటిని దిగువకు వదిలిందని విమర్శించారు. రాయలసీమ ప్రతినిధులు కర్నూలులో బోర్డు ఏర్పాటుచేసేలా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి డైరెక్టర్ బెక్కంరామసుబ్బారెడ్డి, మిల్క్‌డెయిరీ డైరెక్టర్ ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణవేదిక కన్వీనర్ ఆకుమల్లరహీం, సమితి ఉపాధ్యక్షులు వైయస్.రెడ్డి, ఏర్వరామచంద్రారెడ్డి, కార్మికనాయకులు షణ్ముఖరావు, నిమ్మకాయలసుధాకర్, రైతునాయకులు జయరామిరెడ్డి, శ్రీహరి, ఎం.భాస్కరరెడ్డి, నసరుల్లాఖాన్, చిరువ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, జూపల్లెగోపాలరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శివయ్యసేవలో.. పోలీసు సిబ్బంది..!

- శ్రీశైల పాదయాత్రకులకు పోలీస్ శాఖ విశిష్ట సేవలు ..
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఏర్పాట్లు ..
- ఆత్మకూరు అర్బన్ సీఐ రాము ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు ..
- పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో.. సిబ్బంది సహకారంతో సీఐ రాము






**అష్టాదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దట్టమైన నల్లమల అడవి మార్గంలో పాదయాత్ర చేస్తున్న శివ స్వాములు, శివ భక్తుల సేవలో ఆత్మకూరు పోలీసులు తరిస్తున్నారు. ఆత్మకూరు అర్బన్ సీఐ డి.రాము ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు భక్తులకు అందుబాటులో ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా.. పాదయాత్ర మార్గాలైన వెంకటాపురం, నాగలూటి వీరభద్రాలయం, పెద్ద చెరువు, మఠం బావి తో పాటు రహదారి ప్రాంతమైన బైర్లూటి, రోళ్లపెంట, దోర్నాల మార్గాలలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు, భక్తులను ఇబ్బంది పెట్టే ఘటనలు తలెత్తకుండా జిల్లా ఇంచార్జ్ ఎస్పి విక్రాంత్ పాటిల్, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఆత్మకూరు అర్బన్ సీఐ రాము వారి సిబ్బంది శివ స్వాములు శివ భక్తులకు విశేష సేవలు అందిస్తున్నారు.**

**ఆత్మకూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఆత్మకూరు నుంచి వెంకటాపురం గ్రామం మీదుగా నల్లమల అటవీ ప్రాంతంలో లక్షలాదిగా తరలి వెళ్లే శివ భక్తులకు పోలీస్ శాఖ తరపున తగిన భద్రతా చర్యలను పాటిస్తూ ఏర్పాట్లను చేశారు. 24 గంటల పాటు పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలను అందిస్తున్నారు. ఏది ఏమైనా ఆత్మకూరు సిఐ రాము అందిస్తున్న సేవలు.. శివకార్యంలో రాముడు అంటూ శివ భక్తులు అభినందిస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తముడు, ప్రజా సేవలో తనదంటూ ప్రత్యేకముద్ర వేసుకున్న సిఐ రాము సేవల పట్ల శివ స్వాముల తో పాటు ఆత్మకూరు పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీగిరి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి21, ప్రభాతవార్త** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేయబడిన ఆయా ఏర్పాట్లును శుక్రవారంనాడు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహాణాదికారి ఎం.శ్రీనివాస రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దర్శనం క్యూలైన్లు,శివదీక్ష శిభిరాలు, పార్కింగ్ ప్రదేశాలు,30 పడకల వైద్యశాల మొదలైన వాటిని సందర్శిం చారు. ఈ సందర్బగా ఈఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అ సౌకర్యాలు కలగకుండా దర్శనం క్యూలైన్లు నిర్వహాణా ఉండాలని క్యాకాం ఫ్లేక్స్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఎటువంటి అంతరాయం లేకుండా క్యూలైన్లలో నిరంతరం అల్పాహరం, మంచీనీరు, బిస్కెట్లు పంపిణి చేయాలన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దివ్యాంగులకు,చంటిబిడ్డ తల్లులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.అన్ని శౌచాలయాలలో కూడా ఎటువంటి అంతరాయం కలుగకుండా నిరంతరం నీటిసరఫరా ఏర్పాటు ఉండలన్నారు.తరువాత ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏర్పాటు చేయబడిన 30పడకల వైద్యశాలను పరిశీలించారు.ఈ సందర్బంగా అక్కడి వైధులతో మాట్లాడుతూ వైద్యశాలలో తగినంత మేరకు అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచుకోవలన్నారు.ముఖ్యంగా గుండెజబ్బులు మొదలైన వాటికి సంబందించి అత్యవసరమైన ఔషదాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ పరిశీలనలో ఈఈ ఎం.నరసింహరెడ్డి,ఏఈఓ ఎం.హరిదాసు,సంబందిత పర్యవేక్షకులు తదితరులు పాల్గోన్నారు.



# రసాయనరహిత వ్యవసాయ విధానాల పై దృష్టి సారించాలి

**బనగానపల్లె, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని గుత్తి రోడ్డులో గల యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రాన్ని వ్యవసాయ సాంకేతిక పరిశోధన మరియు అనుప్రయోగ సంస్థ(ఆకారి) హైదరాబాద్ జోన్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా సందర్శించారు. ఇందులో భాగంగా కేవీకే సాంకేతిక సహకారంతో బలపనూరు గ్రామంలో మహిళా రైతు ఏర్పాటు చేసిన రెండంచెల విధానంలో పైన పొట్టేళ్లు, కింద కోళ్ల పెంపకం యూనిట్‌ను సందర్శించి వాటి ఖర్చు మరియు లాభాల నిష్పత్తి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎన్.మీరా, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులు ఈ విధానాన్ని పాటించి వ్యవసాయం వ్యాపారాత్మకంగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం యాగంటిపల్లె గ్రామంలో సమగ్ర పంట యాజమాన్యంలో మామిడి సాగుచేసిన రైతు పొలాన్ని సందర్శించి పూత, పిందె, కాయ నాణ్యతకై రైతు చేపడుతున్న యాజమాన్య పద్దతులను తెలుసుకున్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరాల సాగు చేపట్టిన పొలాన్ని సందర్శించి సాగు మరియు మార్కెట్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి పంట ఉత్పత్తులకు బ్రాండింగ్ చేసుకుని మార్కెట్ చేసుకోవాలని సూచించారు. నేల మరియు మానవళి ఆరోగ్యం కోసం తప్పకుండా రసాయనరహిత వ్యవసాయ విధానాల పై దృష్టి సారించాలని తెలిపారు. అప్పుడే భవిష్యత్తు వ్యవసాయం స్థిరంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సురేష్ కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు బాలరాజు, రమణయ్య, సుధాకర్, కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవిగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

**చాగలమర్రి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన చాగలమర్రి ముత్యాలపాడు బస్టాండు సమీపంలో ఉన్న శ్రీచైతన్యభారతి హైస్కూల్‌లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవము వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు అమీర్‌బాష, కరస్పాండెంట్ మల్లికార్జునరావు, డైరెక్టర్ చంద్రకళ ఆధ్వర్యంలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుభాష అమ్మలాంటిదని, తెలుగుభాషను మరచినట్లయితే తల్లిని మరచినట్లేనని అన్నారు. ప్రస్తుతం ఆంగ్లభాషపై మమకారం పెంచుకుంటున్నారని, అన్ని భాషల కంటె తెలుగు మనకు ప్రధానమైనదన్నాను. తెలుగుభాషపై శ్రీకృష్ణదేవరాయులు దేశభాష లందు తెలుగులెస్స అని అన్నారన్నారు. తెలుగుభాష ఎప్పటికి మన భాషేనని, ప్రతి ఒక్కరు తెలుగుభాషను ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీక్ డైరెక్టర్ చంద్రమౌళి, తెలుగుపండితులు బాలయ్య, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్‌రఫీ, ఉపాధ్యాయులు రసూల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత మృతికి సంతాపం

**చాగలమర్రి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చాగలమర్రిలోని వినాయకనగర్‌కాలనీకి చెందిన టిడిపి నాయకులు పోతగారిరామక్రిష్ణ(60)అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్‌బాష, నాల్గవ ఎంపిటిసి నాగరాజు, 18వార్డు మెంబరు మౌలాలీలు రామక్రిష్ణ నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చారు. రామక్రిష్ణ ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనియాడుతూ ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అమీర్, జల్సాగౌస్. గఫార్, నాగూర్, తదితరులు ఉన్నారు.

## పనులను పరిశీలించిన టిడిపి నాయకులు

**చాగలమర్రి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

చాగలమర్రి పట్టణ సమీపంలో ఉన్న కట్టమీద దర్గా స్వామి వద్ద దర్గాకమిటీ అధ్యక్షులు, 18వవార్డు సభ్యులు కలాంసాగారిమౌలాలి ఆధ్వర్యంలో చేపట్టిన పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్రమైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్‌బాష శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు సౌకర్యాల కల్పనలో భాగంగా కొనసాగుతున్న భోజనం చేసేందుకు చుట్టూ బండలు, టాయిలెట్ల పనులను వారు పరిశీలించారు. అనంతరం ఎం.ఎస్.అన్సర్‌బాష మాట్లాడుతూ ప్రతి గురు, శుక్రవారాల్లో మొక్కులు తీర్చుకునేందుకు అధికంగా వచ్చే భక్తులకు ఇబ్బందిలేకుండ సౌకర్యాలు కల్పించడంలో భాగంగా స్నానాలు, భోజనగదులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఏటా జూన్ మాసంలో రెండురోజుల పాటు ఉరుసు నిర్వహిస్తుండటంతో దర్గా అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి దర్గాకు రోడ్డువేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్సర్‌బాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4వ ఎంపిటిసి నాగరజాజు, హనీఫ్, జల్సాగౌస్, గఫార్, నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతాం

**; ఎక్సైజ్ సీఐ సైదుల్**

**- నాటుసారా స్థావరంపై ఎక్సైజ్ పోలీసుల దాడులు**

**ఆదోనిరీగల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త;** నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సైదుల్ అన్నారు. నవోదయం 2.0లో భాగంగా శుక్రవారం ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గువ్వమ్మ సందు కొండల్లో నాటుసారా స్థావరంపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీకి ఉపయోగించే 600 లీటర్ల ఘాటైన బెల్లం ఊటను ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటుసారాయిన స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఆదోనిలోని బోయగేరికి చెందిన బోయ సురేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నాటుసారా తయారు చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. నాటుసారా తయారీదారులు పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన 80 మంది శివస్వాములు శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. 40 రోజులపాటు భక్తిశ్రద్దలతో శ్రీశైలం మల్లన్న మాలను ధరించి పూజలు చేసుకున్నారు. గ్రామంలోని గీతా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇరుముడి ధరించి శ్రీశైలం మల్లన్న సన్నిధికి బయలుదేరి వెళ్లారు. పలువురు భక్తులు స్వాములవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక మహిళ మృతి

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని గోర్విమానుపల్లె గ్రామానికి చెందిన వర్ర సునీత(20) ఈనెల 4వ తేదిన పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన విషయం విదితమే. ఈ మేరకు కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపారు. సునీత భర్త శ్రీనాథ్, మామ శ్రీనివాసులు అనుమానంతో వేధిస్తుండడంతోనే సునీత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని మృతురాలి తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

## రుద్రవరం గ్రామంలో సోషల్ అడిట్‌పై ఇరువర్గాల మధ్య వాగ్వవాదం

**పాములపాడు (రూరల్), ఫి బ్రవరి 21, ప్రభాతవార్త:** రుద్రవరంలో గ్రామంలో ఫిల్డ్ అసిస్టెంట్ పనికివారికి మస్టర్లు వేసిందని విఆర్‌ఏ, ఊర్లో లేనివారికి, లస్కర్‌లుగా పనిచేస్తున్నవారికి మస్టర్‌లువేసి అవినీతికి పాల్పడుతుందని అదే గ్రామానికి చెందిన సురేష్ అధికారులకు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే గ్రామానికి చెందిన సర్పంచ్ రామస్వామి, నాయకులు రామసుబ్బయ్య, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సపోర్టుగా గ్రామంలో బహిరంగ వేదిక పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్‌పై ప్రజల ముందు విచారణ చేసి అవినీతికి పాల్పడి ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు తెలిపారు. ఈమధ్యలో సురేష్ సర్పంచ్ వర్గాలకు మధ్య మాట మాట పెరిగి గొడవకు దారితీయడంతో ఎంపీడిఓ చంద్రశేఖర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు జోక్యం చేసుకొని గొడవను సద్దుమనిగించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఇచ్చిన ఫిర్యాదును విచారించి చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ పిడి బాలజీ నాయక్ తెలిపారు.

సామాజిక తనిఖీచేయడం ప్రభుత్వానికి గండిః సామాజిక తనిఖీ వల్ల ప్రభుత్వానికి గండి తప్ప ఒరిగింది ఏమిలేని సిపిఐ తాలూక నాయకులు రమేష్ బాబు అన్నారు. ప్రభుత్వం సామాజిక తనిఖీలకు పెట్టె ఖర్చుకంటే సామాజిక తనిఖీలో గుర్తించిన అవినీతి చాల తక్కువ అన్నారు. సామాజిక తనిఖీలు నామమాత్రంగా జరుగుతున్నాయని పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో అవినీతిని సామాజిక తనిఖీ బృందాలు వెలికితీయాలన్నారు.

## రుణ దరఖాస్తుల పరిశీలన

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన మరియు ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల, అంకిరెడ్డిపల్లె ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారులు మరియు కొలిమిగుండ్ల స్టేట్ బ్యాంకు అధికారులు మరియు పేరుసోముల ఆంధ్ర బ్యాంకు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తుల పరిశీలన చేసినట్లు ఎంపిడివో ప్రసాదరెడ్డి తెలియజేశారు.

## నేలకోసిగిలో మంచినీటి ఎద్దడిని నివారించండి

**కోసిగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** గత ఐదు రోజులుగా తమ గ్రామంలో మంచినీటి ఎద్దడి నెలకుని ఉందని, దీనిని వెంటనే నివారించాలంటూ నేలకోసిగి గ్రామ ప్రజలు శుక్రవారం స్థానిక ఎంపిడిఓను కోరారు. మండల పరిధిలోని నేలకోసిగి గ్రామ ప్రజలు మంచినీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ బావుల నుండి నీరు తెచ్చుకుంటున్నామన్నారు. అయితే గత కాలంగా తమ గ్రామంలోమంచినీరు పుష్కలంగా ఉందని అయితే ఇది ఇప్పుడు లేదన్నారు.. ఐదు రోజుల నుండి మంచినీటికి తపిస్తున్నట్లు తెలిపారు.. తాగడానికి మంచినీరు కరవైందని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. గ్రామంలో ఉన్న బోరు చెడిపోయినా పట్టించుకోవడం లేదని, దీనిని బాగు చేయించి గ్రామంలో ఉన్న ట్యాంకుకు నీరు పంపిణి చేయాలని కోరారు. మండల నిధులు మంజూరు చేసి వెంటనే బోరు మరమ్మత్తులు చేపట్టి మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు..

## బీసీ కార్పొరేషన్ రుణం కోసం 1200 దరఖాస్తులు

**పత్తికొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కార్పొరేషన్ రుణం కోసం 1200 మంది దరఖాస్తులు చేసుకున్నారని ఎం.పి.డి.వో.సువర్ణలత తెలిపారు. శుక్రవారం దరఖస్తులు స్తానిక వీడియో కార్యాలయానికి సబ్మిట్ చేశారని, రుణాలను లబ్ది పొందేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారి చేసిందని ఆమె తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని క్లస్టర్‌యూనివర్సిటి కర్నూలు అనుబంధ కళాశాల, సిల్వర్ జూబ్లికళాశాలల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిల్వర్ జూబ్లి కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషా ఔన్నత్యాన్ని తెలియజేస్తు మన మాతృభాషాను రక్షించుకోవడం మనఅందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ భాష అనేది మాటలు, శబ్దాలు, పదాలే కాదని ఒక జాతి సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సాహిత్యాలని భాషనురక్షించుకుంటే మనజాతి అస్తిత్వాన్ని కాపడుకున్నట్లు అని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి రచయిత శ్రీజంధ్యాల రవఘుబాబులు మాట్లాడుతూ భాష అనేది మృతభాషాగా మారకుండా ఉండేందుకు అందరు నిత్యవ్యవహారంలో ఉపయోగించినప్పుడే జీవభాషాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బిఆర్ ప్రసాద్‌రెడ్డి, తెలుగుశాఖ అధ్యక్షులు డి మల్లయ్య,అధ్యాపకులు డా.ఫామిదా బేగం, డా.అక్తర్ భాను, డా.శానాబాజ్ బేగం, డా.నాగరాజు శెట్టి డా.ఎం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ అక్రమ సస్పెండ్‌కు నిరసన

**నందికొట్కూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇటీవలే స్తానిక పటేల్ సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో సైకిల్‌పై వెళుతున్న ఒక వ్యక్తి చికిత్స పొందుతు మృతిచెందాడు. దానిపై డిపో మేనేజర్ ప్రైమరీ విచారణ అనంతరం చార్జ్‌షీట్ ఇచ్చిన ఏడు రోజులకు అతని సమాధానం సంతృప్తికరంగా లేని పక్షంలో చర్యలు తీసుకోవాలని డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఈ.లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. ఆర్టీసి డ్రైవర్ కురుమన్నకు సంభంధించిన ఎఫ్ఐఆర్ కాపీని చూడకుండా చార్జ్‌షీట్ ఇవ్వకుండా ఏకంగా సస్పెండ్ చేయడం దారుణమని శుక్రవారం రెండవ రోజు డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపారు. ఈ కర్యక్రమంలో కర్యదర్శి కె.వి.గౌడ్, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్, గౌరవ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు తదిరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ర్యాలీ

**పత్తికొండ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ మరియు జిల్ల విద్యశాఖ అధికరి ఆదేశాల మేరకు స్తానిక జిల్ల పరిషత్ బలికల ఉన్నత పాఠశల విద్యార్థినీలు ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు పట్టణంలో భారీ ర్యాల నిర్వహించరు. శుక్రవారం జరిగిన ఈ ర్యాలీలో బాలికలు వద్దు వద్దు బాల్య వివామాం వద్దు చిన్నప్పుడే వివాహం వారి జీవితానికి విషాదం అనే నినాదాల చేశారు. ఈ సంధర్భంగా హెచ్.ఎం.మాట్లాడుతు ఆడపిల్లలకు చిన్నతనంలో వివామాం చేయడం వలన వారి బంగారు భవిషత్తు పాడైపోందన్నారు. అందు వలన పిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తరువాత వివామాం చేయడం వారి ఆరోగ్యానికి, వారి బంగారు భవిషత్తుకు మంచిదని ఆమె తెలిపారు. కర్యక్రమంలో ఉపాధ్యాయినీలు నాగలక్ష్మి, శ్యామల, గంగమ్మ, సుజాత, రుక్మిణమ్మ, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దేశి శిక్షణా కార్యక్రమంలో ట్రైనీకి గోల్డ్ సర్టిఫికెట్

**నందికొట్కూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** దేశీ ట్రైనింగ్ ప్రోగామ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జై హనుమాన్ ట్రేడర్స్ లింగాల గ్రామం పురుగు మందుల దుకాణం అధినేత అవస్థల నవీన్‌కుమార్‌కు గోల్డ్ సర్టిఫికెట్ ఎన్ఐఎఈఎం నుంచి అందుకున్నాడు. శుక్రవారం జరిగిన అభినంధన సభలో కో-ఆర్డీనేటర్ గుజ్జుల గౌరీశ్వరనాయుడు, ప్రముఖ వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతు శిక్షణా సమయంలో వ్యవసాయ మార్గదర్శకాలు,శాస్త్రయ విధానాలు పంటల పరిరక్షణ పద్ధతులు మొదలైన అంశాలలో అద్భుత ప్రతిభ కనపరిచారని, ఇలాంటి యువ శిక్షణార్థులు భవిషత్తులో వ్యవసాయయ రంగంలో నూతన మార్పులకు దారితీయలని వక్తలు తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్,లో పట్టుబడిన వారికి జరిమానా

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈసందరభంగా మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించి పట్టుబడిన 12 మందిపై కేసులు నమోదుచేసి కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్డులో హాజరుపరచగా వీరందరికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి రూ.3 వేలు, ఒపెన్ డ్రింకింగ్‌లో పట్టుబడ్డ 11 మందికి ఒక్కొక్కరికి రూ.1000/ల జరిమానా విధించారు.

## బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూకు 162 మంది హాజరు

**ఆస్పరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** బీసీ కార్పోరేషన్ సబ్సిడి రుణల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్దిదరులకు ఎంపిడివో గీతావణి ఇంటర్వ్యూ నిర్వహించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్ బ్యాంకులకు సంభంధించిన లబ్దిదారులకు నిర్వహిస్తున్నట్లుగా ఎంపిడివో తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు మండలంలోని 21 పంచయితీల నుండిఇ 456 మంది బీసీ కార్పొరేషన్ రుణం కోసం దరఖస్తు చేసుకోగ 4 దరఖాస్తులు వివిధ కారణల వల్ల రిజెక్ట్ చేయడం జరిగిందన్నారు. 162 మంది హాజరు అయినట్లుగా ఆమె తెలిపారు. అలగే కైరుప్పల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌కు సంభంధించి దరఖాస్తులు చేసుకున్నా లబ్దిదారులు కారుమంచి, కైరుప్పల,ములుగుంద,డికోటకొండ, యాటకల్లు, తొగలగల్లు,బిలేకల్లు,అట్టేకల్లు గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తు దారులకు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జాతీయస్థాయిలో గురురాజ విద్యార్థుల ప్రతిభ

**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః** జాతీయస్థాయిలో చిత్రలేఖన ఇంగ్లీషు గ్రామర్ కాంపిటేషన్‌లో గురురాజ ఇంగ్లీషు మీడియం విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. కర్నాటక రాష్ట్రం చిత్రదుర్గ పట్టణంలో చింతన ప్రకాశం ఫౌండేషన్ వారు నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటేషన్‌లో గురురాజ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి చార్విక్, ఎస్ ఈశ్వరయ్య జాతీయస్థాయిలో ప్రథమస్థానాని సాధించారని పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. జి శరత్‌తేజా రెడ్డి, జేస్సికా రాష్ట్రస్థాయి మొదటిస్థానాన్ని సాధించారు. ఇంగ్లీషు గ్రామర్ కాంపిటేషన్ నందు లక్ష్మీశ్రీనివాస, ఎం విష్ణువర్ధన్ జాతీయస్థాయిలో మొదటిర్యాంకు సాధించగా బద్రీశ్వర్, కె తనుష్ రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారని వెల్లడించారు. ఈసందరభంగా పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో 300 పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారని మా పాఠశాల నుండి పాల్గొని అద్భుతమైన ర్యాంకులు సాధించారని విద్యార్థులకు బాల్యదశ నుండి చిత్రలేఖనం, ఇంగ్లీషు గ్రామర్ నందు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి విజయాలే మా ప్రత్యేక శిక్షణకు నిదర్శనమని షేక్షావలిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో అతు్యత్తమ బహుమతులు సాధించిన విద్యార్థులను షేక్షావలిరెడ్డి అభినందించారు.

## బ్యాంకర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త;** బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎస్‌బీఐ యూనియన్ నాయకులు ఉప్పర నాగరాజు, గాయత్రీ, ఎన్‌సీబీఏ జయరాం, సురేంద్ర, సుజాత అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆదోనిలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ముందు బ్యాంకు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్త బ్యాంకు సమ్మె మార్చి 24, 25వ తేదీల్లో చేపడతామన్నారు. బ్యాంకు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని కేడర్లలో తగిన నియామకాలు చేపట్టాలన్నారు. ఐదు రోజుల బ్యాంకింగ్ పని దినాలు అమలు చేయాలన్నారు. పనితీరు సమీక్ష యొక్క తక్షణ ఉప సంహరణ, ఐబీఏతో పెండింగ్‌లో ఉన్న అవశేష సమస్యలను పరిష్కరించాలని, బ్యాంకు ఉద్యోగుల భద్రత కల్పించాలన్నారు. పీఎస్‌బీలో వర్క్‌మెన్, ఆఫీసర్, డైరెక్టర్ల పోస్టులను పూర్తి చేయాలన్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని సవరించి సీలింగ్‌ని రూ.25 లక్షలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః** ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్‌ను అన్నిరకముల అసంఘటిత కార్మికులు చేయించుకోవాలని ఆళ్లగడ్డ ఎంపీడిఓ మహబూబ్ బాష తెలిపారు. శుక్రవారం ఎంపీడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు తాపీమేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, టైలరింగ్, కుమ్మరీ, స్వర్ణకారులు, వీధి వ్యాపారులు ఉపాధి కార్మికులు తదితర అసంఘటిత కార్మికులందరు ఈశ్రమ్ కార్డుల నమోదుకు అర్హులన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులను కూడ అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని ఇందుక ఎంతమంది అర్హులున్నారో డిఈఓ జాబితా సిద్దంచేయాలన్నారు. ఇందులో నమోదు అయిన ప్రతి కార్మికుడు ప్రమాదవశాతు మరణంకు రూ.2 లక్షల ప్రమాదభీమా కేంద్ర ప్రభుత్వం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఈశ్రమ్ నమోదుకు కార్మికుల అధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ నంబరు, అధార్‌లింకు కాబడిన సెల్‌నం.నామిని, కార్మికుని గుర్తింపు పత్రములు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

## బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం...

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త;** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన హాలహర్విలో బాల్యవివాహాలు నిషేధంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన లేక పిల్లలకు చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేసి జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం ఏశారు. చ్చిన వయస్సులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల పిల్లలు మానసికంగా, శారీరకంగా అనారోగ్యాలకు గురవుతారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. బాల్యవివాహాలు చేసినా పిల్లల తల్లిదండ్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు హుసేని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు చందన, చంద్రావతి, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూర్‌బాషాను పరామర్శించిన బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడకు చెందిన పి.నూర్‌బాషా(ప్రిన్స్‌టైలర్)ను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. ఈ మేరకు నూర్‌బాషా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు నగరంలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శుక్రవారం ఉదయం వారి నివాసం వద్దకు వెళ్లి నూర్‌బాషాను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బీసీ రాజారెడ్డి వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.



## విలేకరి షాషావలిని పరామర్శించిన బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన విలేకరి షాషావలిని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. ఇటీవలే షాషావలి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శుక్రవారం సాయంత్రం కొండపేటలోని షాషావలి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. అలాగే వారి యోగక్షేమాలు తెలుసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే షాషావలికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బీసీ రాజారెడ్డి భరోసానిచ్చారు. బీసీ రాజారెడ్డి వెంట టీడీపీ నాయకులు టిప్‌టాప్ కలాం, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, పలువురు మైనార్టీలు ఉన్నారు.

## చెత్త నుంచి సంపద తయారీపై కార్యదర్శులకు శిక్షణ

**కోడుమూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ః** చెత్త నుంచి సంపద తయారిపై కర్నూలు డివిజన్ పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులకు శుక్రవారం కోడుమూరు సంపద తయారీ కేంద్రంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భాగ్యరత్న అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశానికి కర్నూలు సిఇవో నాసరెడ్డి,డిపివో భాస్కర్,డిఆర్‌డిసి మంజులవాణిలు హజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఇవో నాసరెడ్డి మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధి నుంచి సంపద కేంద్రాలకు తీసుకొచ్చే పొడి చెత్త,తడి చెత్తల ద్వారా నాణ్యత గల వర్మి ఎరువులను తయారు చేసుకోవచ్చాన్నారు. అందుకే వీటిపై పంచాయతీ అధికారుల పర్యవేక్షణతో చెత్తతో సంపద సృష్టించే ప్రయోజనాలపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చెత్త నుంచి సంపద తయరీపై ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని అందుకే వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సంపద తయారీ కేంద్రంలో వర్మీ ఎరువుల తయారీ పద్దతులను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అక్కడ ఏర్పాటు చేసిన మిషనరీల ద్వారా చూపించారు. అనంతరం పంచాయతీ అధికారులతో పాటు కార్యదర్శులు,సిబ్బందితో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు,పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవీరాట్‌కు కుంకుమార్చలు, అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. తదనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## బిసి కార్పరేషన్ రుణాల కోసం ఇబ్బడిమబ్బమడిగా దరకాస్తులు

**కోవెలకుంట్ల, పిబ్రవరి 21, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా బిసి కార్పరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు ప్రభుత్వం దరఖాస్తులు అహ్వానించగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఇబ్బడి మబ్బడిగా దరఖాస్తులు అందాయని అయా మండలా యంపిడిఓలు తెలిపారు అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని మొత్తం 762 దరకాస్తులు రాగా శుక్రవారము ఇంటర్వూలు నిర్వహించగా 462 మంది మాత్రమే హాజరు అయ్యారని యంపిడిఓ వరప్రసాదరావు చెప్పారు. ఈకార్యక్రమంలో స్టేట్ బ్యాంకు మేనేజర్లు, యూనియన్ బ్యాంకు, అంద్రా ప్రగతి బ్యాంకు మేనేజర్లు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వూలు నిర్వహించారు.

## రోడ్డు భవనాలు శాఖమంత్రిబిసిని మర్యాద నూర్వకముగా కలిసి కోటంరెడ్డి

**నంద్యాల, పిబ్రవరి 21, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథార్టి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి కలిశారు,. ఈసందర్భముగా మంత్రితో పలు అంశాలు చర్చించిన అనంతరము అయనకు శాలువ కలిప్పిప సన్మానించారు. చాంబరులో యన్‌డిబి, యండిఅర్ పనులపై సమీక్ష చేసిన బిసిసచివాలయంలో అర్‌అండ్‌బి పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్డుబవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతుల వాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశములో అమన యన్‌డిబి, రోడ్ల, పురోగలతిపై అదికారులను అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో గుంతల రహిత రోడ్ల పురోగతి వివరాలపై అరాఇ తీసిన మంత్రి దాదాపు 90శాతము మేరకు రోడ్ల మరమ్మత్తుల పనులు పూర్తియ్యాయని ఈ నెలాకరుకు 100శాతము మరమ్మత్తులు పూర్తి కాన్నుట్లు అదికారులు మత్రికి వివరించినట్లు తెలుస్తోంది.



## డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

**బనగానపల్లె, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ఐకేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్‌లు మాట్లాడుతూ తెలుగులో రచనలు చేస్తూ తెలుగు భాష వైభవాన్ని నలు దిశల వ్యాపింపజేస్తున్న తెలుగు భాషాభిమానులకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతునన్నారు. కవులు, కళాకారులతో సమాజంలో చైతన్యాన్ని కలిగిస్తున్న భాష తెలుగు పల్లె నుండి పట్టణం వరకు అనేకమైన ప్రక్రియలతో అందచందలతో తెలుగు సాహిత్యం అలారరుతోందన్నారు. ఇలాంటి తెలుగు భాష అభివృద్ధి పరుచుకోవాల్సిందిగా విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, నీతమ్మ, రామకృష్ణ, వరలక్ష్మి, రవికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఆలూరు మండలం ముద్దనగేరి గ్రామంలో కర్ణాటక మద్యం ఈడిగ వెంకటేశ్వర్లు ఇంట్లో ఏడు బాక్స్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఈఎస్‌టీఎఫ్ఏఈఎస్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది వారి సహకారంతో 678 కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నమన్నారు. కర్ణాటక మద్యం విక్రయాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందన్నారు. కర్ణాటక మద్యం సరఫరా చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఇంద్రకరణి, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూలు

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** ఆలూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు, బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 691 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా 382 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు ఎంపిడివో సయ్యద్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు, ఆంధ్ర ప్రగతి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలో రూ.26,68,306 అవినీతి గుర్తింపు

## - రూ.97,350 అవినీతి నిర్ధారించిన అధికారులు

**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని 14 గ్రామ పంచాయితీల్లో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి పనులు 01-04-2023 నుంచి 31-03-2024 వరకు చేసిన 708 పనులకు గాను రూ.9,97,05,724లు నిధులు ఖర్చుచేయడం జరిగింది. ఈపనులు గత వారం రోజుల నుండి 14వ విడత సామాజిక తనిఖీలు గ్రామాల్లో డిఆర్పీలు నిర్వహించి గ్రామ సభల ద్వారా గ్రామాల్లో జరిగిన అవినీతిని ప్రజల ముందు చదివి వినిపించారు. మండలం మొత్తం మీద రూ.26,68,306లు అవినీతి జరిగినట్లు గుర్తించారు. శుక్రవారం ఎంపీడిఓ కార్యాలయ అవరనలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈకార్యక్రమానికి అసిసె ్టంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బాలాజీ నాయక్, ఏపీడి అన్వరాబేగం, ఎంపీడిఓ చంద్రశేఖర్, క్వాలిటి కంట్రోల్ అధికారి గంగాధర్, విజిలెన్స్ అధికారిని షిబారాణి హాజరయ్యారు. డిఆర్పీలు గ్రామాల్లో చేసిన తనిఖీ నివేదికలను ప్రజా వేదికలో చదివి వినిపించారు. కొన్ని గ్రామాల్లో మస్టర్‌లో సంతకాలు లేకుండా బిల్లులు చేసినట్లు పని ప్రదేశాల్లో బోర్డులు పెట్టకుండా ఉండడం, మరి కొన్ని గ్రామాల్లో పనికిరానివారికి మస్టర్‌లు వేయడం గుర్తించారు. కొన్ని గ్రామాల్లో ప్లాంటేషన్‌లలో మొక్కలు పూర్తిగా లేనట్లు గుర్తించామని తెలిపారు. వివిధ గ్రామాల్లో జరిగిన సామాజిక తనిఖీని అధికారులు విచారణ చేసి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌ల సంజాయిషీ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి రూ.86,350లు రికవరీకి అదేశించారు. రూ.11



వేలు పేనాల్టీ విధించారు. రూ.7,64,194లు రిప్లాంటేషన్‌కు అదేశించారు. కార్య క్రమంలో ఏపీవో విమలమ్మ, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

**గోకులం షేడ్‌లు ఏవరికి సంబంధం:** 2018 నుండి బిల్లులు రాలేదని అధికారుల ముందు అవేదన రైతు చాంద్‌బాష: మండలంలోని వివిధ గ్రామాల్లో 2018లో గోకులం షెడ్లు నిర్మించుకున్న రైతులకు ఇంతవరకు బిల్లులు పడలేదని అధికారుల ముందు మిట్టకందాల గ్రామానికి రైతు చాంద్‌బాషా, పాములపాడు గ్రామానికి చెందిన రాజగోపాల్‌రావు, అవేదన వ్యక్తపరిచారు. చాంద్‌బాషా మాట్లాడుతూ 2018లో అప్పుచేసి షెడ్ నిర్మించుకున్నామన్నారు. రూ.1.80లక్షలు బిల్లులు రావాల్సి ఉండగా రూ.70 వేలు మాత్రమే బిల్లులు చేశారని అప్పటి నుండి అధికారుల చుట్టు తిరిగినా ఆరు సంవత ్సరాలుగా బిల్లులు రాలేదన్నారు. పశుసంవర్ధకశాఖ వారు మాకు సంబంధం లేదంటున్నారు. ఎన్‌ఆర్‌ఈజిఎస్ వారు మాకు సంబంధం లేదంటున్నారు. మరి గోకులం షేడ్ బిల్లులు ఏవరికి సంబంధం అని అధికారులను ప్రశ్నించారు. గోకులం షేడ్ నిర్మాణంపై అడిట్ చేయమని రైతు కోరారు. షేడ్ నిర్మించుకుంటేనే నాకు డబ్బులివ్వండి అని షేడ్ నిర్మించుకోకపోతే నేనే ప్రభుత్వానికి పేనాల్టిగా చెల్లిస్తానని అవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాల్సిన బిల్లులను నాకు మంజూరు చేయాలని కోరారు. ఈవిషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అసిస్టెంట్ పిడి బాలాజీ నాయక్ తెలిపారు.

# దేవదాయ శాఖ ఉప కమిషనర్ పూజలు

**పాణ్యం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తూరు గ్రామంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శుక్రవారం దేవదాయ శాఖ ఉప కమిషనర్ గురు ప్రసాద్ పూజ నిర్వహించారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అభిషేకాలు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు అనంతరం శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అర్చకులు శుభ కృష్ణయ్య నాగేశ్వరయ్య సూర్యనారాయణ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



# గవిగట్టులో బాల్య వివాహాలపై ర్యాలీ



**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండల పరిధిలో గవిగట్టు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, పెద్దకడుబూరు కెజిబివి పాఠశాల విద్యార్థులు బాల్య వివాహాలపై శుక్రవారం ఆయా గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. బాల్య వివాహాలను అరికట్టాలి,బాల్య వివాహాలు చేయడం ద్వారా బాలికలకు కలిగే నష్టాలు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. బాలికల చదువు దేశానికి వెలుగు అని బాలికలను ఉన్నత చదువులు చదవనీయకుండ మద్యలో బడి మాన్పించి బాల్య వివాహాలు చేయడం నేరమని ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానస,రుక్సా న, శేఖన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవిగట్టు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్లు దాసప్ప,లక్ష్మిరెడ్డి,ఏఎన్ఎం ఎలిజబెత్,ఆశా వర్కర్ లావణ్య,అంగన్‌వాడి కార్యకర్తలు మహదేవమ్మ, నరసమ్మ,ఉపాధ్యాయులు మహేశ్వరి,శాంత,సత్యనారాయణ, రాజశేఖర్, సోమన్న, శివ,రజక్‌సాబ్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# కమ్మనైన భాష మన తెలుగు భాష....

**- హెచ్ఎం సునీల్‌రాజ్‌కుమార్**

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త;** కమ్మనైన భాష మన తెలుగు భాష అని పాఠశాల హెచ్ఎం సునీల్‌రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అంతర్జాతీయ తెలుగుభాషా దినోత్సవాన్ని పట్టణంలోని కిలిచినపేట పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని, దేశంలో దాదాపు 5 వేల భాషలు ఉన్నా, అన్నిటికన్నా తెలుగుభాష మధురంగా ఉంటుందన్నారు. అన్ని భాషలకన్నా తెలుగు భాష ప్రాచీనమైనదని, ప్రాముఖ్యమైనదని చెప్పారు. కావునా విద్యార్థులు ఎన్ని భాషలు నేర్చుకున్నన తెలుగుభాషని మరువరాదన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు పాఠ్య పుస్తకాల్లోని పద్యాలు పాడారు. తెలుగుభాష గురించి కవులు చెప్పిన అనేకమైన గొప్ప విషయాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. తెలుగుభాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు చార్టుల్లో వేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలచంద్రుడు, బ్రహ్మనందారెడ్డి, చక్రపాణి, చంద్రకళ, జెరూష, రత్నకుమారి, ఆనందమ్మ, ఇందు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**- సిపిఎం నాయకులు జయరాజు**

**మంత్రాలయం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాను ప్రభుత్వ అధికారులు అరికట్టాలని సిపిఎం నాయకులు జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయ ంలో ఉన్న తుంగభద్ర నదినుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తెలిపారు.రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆరోపించారు.నదినుండి ఇసుక రవాణాచేస్తే నదిలో భూగర్భ జలాలు ఇంకిపోయే ప్రమాదం ఉందన్నారు.నదిలో నీరు లేకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున ఇప్పటికైనా పోలిస్.రెవిన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దానియేలు,రాజు,సురేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష వేడుకలు

**రుద్రవరం, ఫి బ్రవరి 21, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరంలోని ఆదర్శపాఠశాల నందు అంతర్జాతీయ మాతృభాష వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు మాట్లాడుతూ గిడుగురామమూర్తి పంతులు మాతృభాషకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. మాతృభాష ఎంతో గొప్పదని మాతృభాష నేర్చుకున్న వారు ఏ భాషలోనైనా రాణించగలరన్నారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ఎన్.వెంకటరమణ, తెలుగు గొప్ప తనాన్ని, తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలను గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని చక్కని చిత్రపట ఆదర్శనమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఒకరిఒకరు సహకరించుకుని కార్యక్రమాని ్న జయప్రదం చేశారు.

# నాటుసారా తయారీని మానుకోవాలి

**మంత్రాలయం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** గిరిజన తాండా గ్రామ ప్రజలు నాటుసారా తయారీని మానుకోవాలని ఎమ్మిగనూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఎం.తాండ గ్రామంలో ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామసభ ఏర్పాటు చేశామన్నారు. లక్ష్యసాధనకు అందరి సహకారము,సమిష్టి బాధ్యత వంటి అఈంశాలపై చర్చించారు.నాటుసారా తయారీలో ఇదివరకే కేసులు నమోదైన నిందితులపై చర్యలు తెలియజేశారు.నాటుసారాను మానేస్తే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామన్నారు.గ్రామ సర్పంచ్,హెచ్ఎం,రెవిన్యూ సిబ్బంది,ఎస్ఎస్‌జి గ్రూపులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకుంటామన్నారు.ఈనెల 24 లేదా 25వ తారీఖుల్లో మరోమారు గ్రామసభ ఏర్పాటు చేస్తామన్నారు.

# ఘనంగా ఉత్సవమూర్తులకు పూజలు

**రుద్రవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



మండలపరిధిలోని నాగులవరం గ్రామంలో పార్వేట పల్లకిలో కొలువైన జ్వాలా,ప్రహ్లాదవరద స్వాములు శుక్రవారం భక్తుల పూజలందుకున్నారు. పార్వేట ఉత్సవాల్లో భాగంగా నాగులవరం గ్రామంలో ముస్తాబు చేసిన ఆయా తెలుపులపై పల్లకి కొలువుతీరగా ఉత్సవమూర్తులకు అర్చకులు సంతానం, మారంశర గోపంల ఆధ ్వర్యంలో గ్రామసర్పంచ్ గంధంసా విత్రమ్మ, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధంవీరరాఘవరెడ్డిలతో పాటు కుటుంబీకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పూజలందుకున్న ఉత్సవమూర్తులు కొలువైన పల్లకి శుక్రవారం రాత్రికి తువ్వపల్లె గ్రామం చేరుకుంది.

# ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని ముల్లన్‌పేట్ మున్సిపల్ బాలికల ఉన్నతపాఠవాలలో మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్ మదర్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్లరహీం ఆధ్వర్యంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఫయాజుర్‌రహీం అధ్యక్షతన ఉర్దూభాష దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుమల్లరహీం మాట్లాడుతూ ఉర్దూభాష మధురమైన భాష అన్నారు. ఉర్దూభాష ఐక్యతకు నిదర్శనమన్నారు. 2018న టిడిపి హయాంలో నంద్యాలలో ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటైన అంశాన్ని గుర్తుచేశారు. సొంతభవనం లేదని, బాలాజీ కాంప్లెక్సులోని వక్ఫ్‌బోర్డు స్థలంలో నిర్మించిన ఖాళగా ఉన్న ఇఖ్రాభవనంలో కళాశాల ఏర్పాటుచేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. ఇందుకు మంత్రి ఫరూక్ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉర్దూభాష అభివృద్ధికి అమలు చేయాల్సిన అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఆకుమల్లరహీం, అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసమస్యల పోరాటకమిటీ జిల్లా అధ్యక్షులు మహబుబ్‌బాష, చిరువ్యాపారుల సంక్షేమశాఖ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రజాస్వయంపరిరక్షణ ఐక్యవేదిక సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి, ఆల్‌మద్ కంప్యూటర్ సెంటర్ ఇంచార్జి రహంతుల్లా, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఇరుముడితో శ్రీశైలంకి శివస్వాముల పాదయాత్ర

**కొత్తపల్లె, ఫి బ్రవరి 21, ప్రభాతవార్త:**

మండలంలోని ఎదురుపాడు గ్రామంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గత 40 రోజులుగా మాల ధరించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు ఒంటిపూట భోజనంతో దీక్షలు చేసిన శివస్వాములు శుక్రవారం ఇరుముడితో కాలినడకన శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరారు. ముదుగా స్థానిక శివాలయంలో ఆలయ అర్చకులు పలుకురి రామలింగేశ్వర సుధాకరయ్య, పలుకురి ఫృధ్వి లింగేశ్వరయ్యలు జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల అధ్వర్యంలో 23 మంది శివస్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి తలపై ధరించి శ్రీశైలం మల్లిఖార్జునస్వామి దర్శనానికి పాదయాత్రకు బయలుదేరారు. ఈసందర్భంగా గ్రామస్థులు భాజభజంత్రీల మధ్య శివనామస్మరణతో వారిని గ్రామ శివారుల దాక ఊరేగింపుగా తీసుకెళ్లారు.

# బీసీ రుణాల ధరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** కల్లూరు రూరల్ మండలంలో బీసీ రుణాలకు ధరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 24న కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు అధికారులతో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని బీసీ రుణాల కొరకు దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు హాజరయి తమ అన్‌లైన పత్రాలు, కుల ఆదాయం, రేషన్‌కార్డు, విద్యార్హత దృవీకరణ పత్రాలతో ఎంపీడిఓ కార్యాలయానికి ఉదయం 10.30 గంటల నుండి 1 గంట వరకు బస్తిపాడు, చిన్నటేకూరు, తడకనపల్లి, నాయకల్లు, పుసులూరు, రేమదూరు, ఉల్లిందకొండ యాపర్లపాడు, పెద్ద కొట్టాల గ్రామాల వారిగా నిర్ణయించిన సమయంలో రావాలని మధ్యాహ్నం 2 నుండి బొల్లవరం, చెట్ల మల్లాపురం, పెద్దటేకూరు, కొంగనపాడు, పర్లా, కే మార్కాపురం, సల్కాపురం, నెరవాడ గ్రామాల వారు ఇంటర్వ్యూలకు హాజరుకాలని ఎంపీడిఓ జి నాగశేషాచల రెడ్డి తెలిపారు.

# ఘనంగా మాతృ దినోత్సవం

**ఆదోని ఫిబ్రవరి21ప్రభాతవార్త :** ఆదోని ఆర్ట్స్ సైన్సు కళాశాలలో ఘనగా జరిగిన మాతృభాష దినోత్సవం ఫిబ్రవరి 21న ప్రపంచ బాషల దినోత్సవం చాలా అద్భుతంగా జరిగింది. తెలుగు, ఇంగ్లీష్,హింది శాఖధ్యక్షులవారు కలసి బాషల దినోత్సవాలను చాలా చక్కగా నిర్వహించారు. ఈ సబాకార్యక్రమాలకు కళాశాల ప్రిన్సిపాల్ మురళి మోహన్ రెడ్డిగారు ఆంగ్లధ్యాపకులైన కిషన్ గారు హింది అధ్యాపకు తెలుగు శాఖ డా.పి.నరసింహులు, సి.ఉమాదేవి తదితర అధ్యాకులు పాల్గొన్నారు



# డనాపురం హోళగుంద రోడ్డు పనులు చేపట్టండి

**: ఆర్ అండ్ బి ఈ ఈ ని కలిసిన బిజెపి నాయకులు**

**హోళగుంద ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** దానాపురం నుండి హోళగుంద వరకు రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని ఆర్ అండ్ బి ఈ ఈ కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కలిసామన్నారు దనాపురం క్రాస్ నుండి హులగుంద వరకు అలాగే ఆర్ అండ్ బి ఈ . ఈ .కలిసి ద నాపురం క్రాస్ నుండి హులగుంద వరకు రోడ్డు విషయం వివరణ అడుగగా గతంలో ఇచ్చిన కాంటాక్ట్ వర్కను రద్దు చేయడం జరిగిందని తిరిగి కొత్తగా టెండర్లు పిలవడం జరుగుతుందని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఈ ఈ తెలిపారు పంచాయతీరాజ్ ఈ .ఈ కలసి మండలంలోని గజ్జహల్లి నుండి వందవాగిలి రోడ్డు కోగిలతోట నుండి గుళ్యం రోడ్డు గురించి ఆయన కూడా వినతి పత్రం అందజేశామన్నారు ఆయన కూడా సానుకూలంగా స్పందించారు పై అధికారులకు విన్నవించి నిధులు సేకరించి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నేషనల్ కౌన్సిల్ నెంబర్ చిదానంద మాజీ మండల అధ్యక్షుడు ఏఎన్ ప్రసాద్ మండల వైస్ ప్రెసిడెంట్ ఉల్లి గన్న మహేష్ పాల్గొనడం జరిగింది..



# సామూహిక వివాహాలకు సాయం అందించిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్

**హోళగుంద ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** ఈనెల 23వ తేదీన మండల కేంద్రం హోలగుందలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఆదోని రోడ్డులోని సోమేశ్వర దేవాలయం వద్ద నిర్వహించనున్న సామూహిక వివాహాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, తుంగభద్ర బోర్డు దిగువ కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాదరావు అండగా నిలిచారు. సామూహిక వివాహాలు పేదలకు ఆర్థిక భారాన్ని తగ్గించి అండగా నిలుస్తాయని , శివ దీక్షలో ఉన్న తాము ఆ పరమశివుని అనుగ్రహంతో చేస్తున్నటువంటి సామూహిక వివాహాలకు చేయూతనందిం చాలని కోరుతూ గురువారం తనను కలిసిన శివ స్వాములు వివేకానంద, సిద్ధ లింగస్వామి, బర్మయ్య, జ్యోతి స్వామి తదితరులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సామూహిక వివాహాలు సమాజంలో ఒక మంచి కార్యక్రమమని పేద కుటుంబాలకు అండగా నిలవడంతోపాటు పెళ్లిళ్లతో వారి కుటుంబాలు ఆర్థికంగా భారాన్ని మోయకుండా పవిత్రమైన శివ దీక్షలో ఉన్న శివ స్వాములు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా శివ స్వాములను అభినందిస్తూ డిసీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాదరావు వారికి తెలిపారు. తాము కోరిన వెంటనే ఒక మంచి కార్యానికి అండగా నిలిచేలా పెద్దమనసుతో పదివేల రూపాయలు వితరణ గా అందించినందుకు శివ స్వాములు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మిక్కిలినేని వెంకట శివప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపి నీకు ఈశ్వరుని ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుళగుంద మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబి, అలేఖ్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తాం

**: మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హోళగుంద ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తానని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ వార్డ్ మెంబర్ హమీద్ అన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాలుగు వార్డులో గత కొంతకాలంగా బోరు పని చేయకపోవడంతో ఆ కాలనీవాసులకు నీళ్ల కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారు ఆ సమస్యలను దృష్టిలో ఉంచుకొని బోరును మరమ్మతు చేయించమన్నారు అలాగే వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని త్రాగునీరు పైపు లీకేజీ వీధిలైట్లు డ్రైనేజీ పరిశుభ్రత తదితర సమస్యలుంటే వెంటనే మరమ్మతులు చేస్తామని వారు తెలిపారు గ్రామంలోని తడి చెత్త పొడి చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని పంచాయతీ ఆటో ట్రాక్టర్ వస్తాయి దాంట్లో వేయాలని వారు సూచించారు



# మోడల్‌స్కూల్ విద్యార్థుల ఆకలి కేకలు

**: ఉన్నాతాదికారుల విచారణలో వెలుగు చూసిన విషయాలు**

**క్రిష్ణగిరి,ఫిభ్రవరి21,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో హస్టల్‌లో విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారు. నిర్వహకులు విద్యార్థులకు చాలిచాలనీ అన్నంను పెడుచున్నారు.శుక్రవారం రోజు మండల ప్రత్యేక అధికారి నిర్మల, తహసీల్దార్ చంద్రశేఖర్,యం.పి.డి.ఓ మెహాన్ కుమార్ మోడ ల్‌స్కూల్‌ను ఆకస్మిక తనీఖీ చేశారు.ఈ తనీఖీలో విస్తుపోయే విషయాలు వెలుగు చేశాయిస్కూల్‌ను పరిశీలించిన అనంతర ం హస్టల్‌ను తనీఖీ చేశారు.హస్టల్ విద్యార్థులతో వసతు ల గురించి వాకబు చేశారు.వారితో తమకు సక్రమంగా మెనూ ప్రకారం బోజనం పెట్టడం లేదన్నారు.వారు బోజనాన్ని పరిశీలించారు.బోజనం తినడానికి పనికి రాని విధంగా ఉం దన్నారు.సాంబారులో కూరగాయాలు లేవన్నారు.అన్నం వడ్డిస్తుంటే కొంతమంది విద్యార్థు లకు తక్కువ వచ్చిందన్నారు.రోజు ఇదే విధంగా జరుగుతుందని విద్యార్థులు వాపోయారు తమకు గుడ్డు ఇవ్వడం లేదన్నారు.సాయింత్రం టైంలో ఇచ్చే స్నాక్స్ కూడ చాలీచాలని విధంగా ఇస్తున్నారన్నారు.ఇలా ప్రతి రోజు జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంను గురించి తెలుసుకోవడానికి ప్రిన్సిపాల్,వార్డన్ పిలువగా వారు సె లవులో ఉన్నట్లు ఉపాద్యాయులు తెలిపారు.దీంతో వారిపై శాఖపరమైన చర్యలకు ఉన్నా తాదికారులకు సిపార్సు చేస్తామన్నారు.విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు తెలిపారు.



# సేవాహి పరమోధర్మం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** సేవాహీ పరమోధర్మం అన్న ఆర్యోక్తి ప్రకారం అత్యంత క్రమశిక్షణ గల వ్యక్తి కీ.శే. గుణంపల్ల పుల్లారెడ్డి 1971లో ప్రారంభించి ఇప్పటికి రాబోయే రోజుల్లో వేలాది మంది పిల్లలకు విద్యతో పాటు సంస్కారం భారతీయత పట్ల అవగాహన కలిగించేలా విద్యాబోధన జరిగేలా నిర్మించి వారి దాతృత్వం అపూర్వమని రాష్ట్రీసేవా సంవర్ధన సమితి అధ్యక్షులు మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు అన్నారు. శుక్రవారం విశ్వహిందూ పరిషత్ సేవా ప్రకల్పమైన విజ్ఞానపీఠంను సందర్శించారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ గోకరాజు గంగరాజు మొట్టమొదటిగా మన దక్షిణాంధ్రప్రదేశ్‌కు వచ్చారని రాష్ట్రీయ సేవా సంవర్ధన అధ్యక్షులుగా విజ్ఞానపీఠంను సందరి ్శంచారని వారికి మా హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర బజరంగ్‌దళ్ కన్వీనర్ సందీప్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, మాణిక్యరెడ్డి, రామిరెడ్డి, సుదర్శన్‌రావు, శ్రీనివాసులు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నిండు బిందెలాటలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

**దేవనకొండ,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండలంలోని కరివేముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ వన్నూరు స్వామి ఉరుసు సందర్భంగా శుక్రవారం నిండు బిందెల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ నిండు బిందెలాట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.3వేలు బోయ ఉషారాణి గెలువగా దాత గంజహళ్లి బడేసాహెబ్,2వ బహుమతి రూ.2వేలు బోయ వన్నూరమ్మ గెలుపొందగా దాత గొల్ల రాముడు,3వ బహుమతి రూ.1000లు వడ్డె లక్ష్మి తెలుపొందగా దాత కటికె కృష్ణలు బహుమతులను అందచేశారు. నిండు బిందెల ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి కరివేముల గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# రాయలసీమ మాలల యుద్ధగర్జనను విజయవంతం చేయండి - జేఏసి

**పగిడ్యాల,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**

రాయలసీమ మాలల యుద్ధగర్జనను విజయవంతం చేయాలనీ మాలసంఘాల జెఏసి నాయకులు జయరాముడు,డాక్టర్ రాజు, డాక్టర్ వెంకటేష్, రాజ్‌కుమార్, తమ్మడపల్లి ఏసేపు, వేల్పుల విజయ్ కోరారు. పగిడ్యాల మండలంలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. రాయలసీమ యుద్ధ గర్జన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వారు అవిష్కరించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, క్రిమిలేయర్ రద్దుచేయాలనీ, ఎస్సీ కులగణనచేసి 12శాతం రిజర్వేషన్ పెంచాలనీ, రాజ్యాంగాన్ని కాపాడు కుందామనే నినాధంతో ఈనెల 23వతేదీ ఆదివారం కర్నూలు ఎగ్జిబిషన్ గ్రౌండులో నిర్వహించే మాలల యుద్ధగర్జన కార్యక్రమం ఏర్పాటు చేశామనీ కావున మాలలు ఐక్యమత్యంతో అందరు పాల్గొని జయప్రదం చేయాలనీ జెఏసి నాయకులు జయరాముడు, డాక్టర్ రాజు, డాక్టర్ వెంకటేష్, రాజ్‌కుమార్, తమ్మడపల్లి ఏసేపు, వేల్పుల విజయ్ కోరారు.

# అరాచక శక్తులను అణచివేయాలంటే ప్రజా తిరుగుబాటు చాలా అవసరం..!

**- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సవరప్ప**

**ఆలూరు,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**

అరాచక రాజకీయ శక్తులను అణచివేయాలంటే ప్రజా తిరుగుబాటు ప్రజా ఐక్యత చాలా అవసరమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సవరప్ప అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఈ నెల 23న విజయవాడలో జరుగు సభకు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సవరప్ప మాట్లాడుతూ 23న జరిగే విప్లవ సంస్థలు రెండు విలీన సభ దేశంలో పేదరికం అణచివేత మతోన్మాద శక్తుల పరిపాలనరాచకాన్ని అణిచివేయడానికి విప్లవ సంస్థలు ఏకధాటికి రావడం చాలా శుభ సూచకమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రశ్నించే గొంతులను అణచివేసి చిత్రహింసలకి ఉరిచేసి అక్రమ కేసులు బనాయించి నిర్బంధనకు గురిచేయడం విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ప్రజా పరిరక్షణ కోసం రాజకీయ వ్యవస్థ పని చేయకుండ వారి స్వలాభం కోసం వారి కార్యకర్తలు వారికి బానిసలుగా ఉన్న జనబలగం లాభదాయం కోసమే దేశంలో బిజెపి పని చేస్తుందన్నారు. ఇలాంటి అరాచక బూర్జువా రాజకీయ శక్తులను అణిచివేయాలంటే ప్రజా తిరుగుబాటు చాలా అవసరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడే విప్లవ సంస్థలు ఏకం అయ్యే సందర్భంగా ప్రజలు,ప్రజాసంఘాలు పెద్దఎత్తున విజయవాడలో జరిగే విలీన సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి,గురుస్వామి,ఈరన్న,మాధవ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషతోనే ఉన్నత స్థానం..

**-ఘనంగా పల్లెపాడు హైస్కూల్‌లో మాతృభాషా దినోత్సవం..**

**పల్లెపాడు(కోసిగి), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

తెలుగు భాషతోనే తెలుగు వారి ఉన్నతి సాధ్యమని, ఈ భాషతో ఉన్నతమైన స్థానం సాధ్యమని హైస్కూల్ హెచ్ఎం దస్తగిరి భాష, తెలుగు ఉపాధ్యాయురాలునెల్లూరి వెంకటలక్ష్మిలు అన్నారు..శుక్రవారం కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్నిఘనంగా నిర వ్వహించారు. ముందుగా తెలుగు తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి విద్యార్థులచే మాతృభాషపై ప్రతిజ్ఞ చేయించి పూజలు చేసారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు భాష జీవనాడి అని అన్నారు..తల్లిదండ్రుల నుండి సహజంగా అలవడిన భాష మాతృభాష అని, అయితే నేడు ఆ అమ్మభాషకు ఆయుష్షు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు..ఎన్ని భాషలు నేర్చినా మాతృభాషను మరువరాదని పెద్దలు అంటుంటే ప్రస్తుత ఆధునిక యుగంలో యువత ఉపాధి కోసం ఇంగ్లీష్, హిందీ, పక్క రాష్ట్రాలకు వెళ్లితే ఆ భాషను నేర్చుకున్నప్పటీకి మాతృభాషను తప్పకుండ గౌరవించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు..అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించాలని 1999నవంబరు 17న యునెస్కో ప్రకటించి 2000 సంవత్సరం నుండి ప్రతి ఏటా మాతృభాష పరిరక్షణ కార్యక్రమాన్ని చేపడుతూ వచ్చిందని తెలిపారు.. అనంతరం విద్యార్థులకు పద్య పఠన పోటీలు, ఇంగ్లీషు వాకింగ్, పఠన పోటీలు, సామెతలు చెప్పడం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్, శ్రీధర్‌బాబు, వేణుగోపాల్, శాంతన్న, నాగేంద్రప్రసాద్, నాగరాజు, ధనుంజయ్, వెంకటేశ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి పనులను వినియోగించుకోవాలి

**మంత్రాలయం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను తప్పకుండా వినియోగించుకోవాలని ఏపిఓ తిమ్మారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రతిరోజు రూ.300 కూలీ వస్తుందన్నారు.ప్రజలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్ళి మీ పిల్లల భవిష్యత్‌ను పాడుచేస్తారన్నారు.కావున గ్రామప్రజలు ఉపాధి పనులను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఏ రేణుక,ఎఫ్‌ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగంపై విద్యార్థులకు అవగాహన

**- అగ్రికల్చర్ ట్రైనర్ లీలావతి**

**రుద్రవరం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** వ్యవసాయరంగంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. మండలకేంద్రమైన రుద్రవరంలోని కస్తూరిభా గురుకులపాఠశాలకు చెందిన 8,9, 10, ఇంటర్‌మొదటి, ద్వితీయసంవత్సరం చదువుతున్న 124మంది విద్యార్థులకు అగ్రికల్చర్ ట్రైనర్ లీలావతి ఆధ్వర్యంలో మండలపరిధిలోని పెద్దకంబలూరు మెట్ట వద్ద ఆయిల్‌ఫాం నర్సరీలో శుక్రవారం అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వర్షసూచిక ద్వారా ముందస్తు వర్ష సూచన గురించి విద్యార్థులకు ఆయిల్‌ఫాం మేనేజర్ వివరించారని అగ్రికల్చర్ ట్రైనర్ లీలావతి తెలిపారు. రైతులకు శాటిలైట్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం అందజేయడం, ఆయిల్‌ఫాం ఫా ్లంటేషన్ సాగుకు ప్రభుత్వ సహకారం అందించే అంశాలు, రైతులకుతక్కువ శ్రమతో అధిక లాభాలు ఎలా పొందవచ్చు అన్న అంశంపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు విద్యతో పాటు వ్యవసాయంపై అవగాహన కల్పించడం ద్వారా అధిక విజ్ఞానాన్ని పొందేందుకు వ్యవసాయరంగంపై అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు వ్యవసాయరంగంపై అవగాహన కల్పించేందుకు పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం సహకారం అందించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థులకు వ్యవసాయరంగంపై అవగాహన కల్పించడానికి ఇది ఒక సువర్ణ అవకాశమన్నారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల ప్రగతికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూగుల్ ను అనుసరించి దారితప్పిన శివ స్వాములు..!

: ఎనిమిది గంటలపాటు నల్లమలలో నరకయాతన..

: సకాలంలో స్పందించిన అటవీశాఖ, పోలీసులు అధికారులు..

: కృతజ్ఞతలు తెలిపిన శివ స్వాములు

**ఆత్మకూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా దట్టమైన అటవీ ప్రాంతంలో శివ స్వాములు శివ భక్తులు వేలాదిగా తరలివెళ్తున్నారు. ఈనేపథ్యంలో కొందరు శివ స్వాములు దట్టమైన అడవి మార్గంలో త్వరగా చేరుకునేందుకు గూగుల్ మ్యాప్ ను అనుసరించి షార్ట్ కట్ లో వెళ్లేందుకు ప్రయాణించి నల్లమలలో తప్పిపోయిన ఘటన శుక్రవారం కలకలం రేపింది. ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని వెంకటాపురం గ్రామం నుంచి శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్రం కొల్లాపురం నియోజకవర్గం పెంటవెల్లి గ్రామానికి చెందిన ఏడు మంది శివస్వాములు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. శ్రీశైలం త్వరగా చేరుకునేందుకు గూగుల్ మ్యాప్ ను అనుసరించి షార్ట్ కట్ లో వెళ్లేందుకు ప్రయత్నించి విఫలం అడవి మార్గంలో తప్పిపోయారు. సుమారు ఎనిమిది గంటల పాటు తీవ్రంగా శ్రమించి అడవి మార్గంలో తప్పి పోయామని గ్రహించాకా.. ఫోన్ సిగ్నల్ కోసం ప్రయాణించి జిల్లా పోలీస్ యంత్రాంగానికి, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో.. జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రంత్ పాటిల్, ఆత్మకూరు డి.ఎఫ్. వో సాయి బాబా ల ఆదేశాల మేరకు అటవీ శాఖలోని ప్రత్యేక టీమ్ సభ్యులు ఎఫ్.ఎస్.వో మాగ్బుల్ బాషా, ఎఫ్.బి. మద్దిలేటి తదితరులు అటవీ ప్రాంతంలో విస్తృతంగా గాలించి శివ స్వాములు ఉన్న ప్రాంతాన్ని గుర్తించి సరైన మార్గానికి చేర్చారు. ఈ సందర్భంగా తమను రక్షించిన జిల్లా ఇంచార్జ్ ఎస్పీ, డి.ఎఫ్.ఓ మరియు అటవీ శాఖ సిబ్బంది ఎఫ్.ఎస్.వో మాగ్బుల్ బాషా, ఎఫ్.బి. మద్దిలేటి లకు శివ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ.. శివ స్వాములు, శివ భక్తులు అటవీ శాఖ అధికారులు సూచించిన మార్గంలోనే శ్రీశైల క్షేత్రానికి వెళ్ళాలని, గూగుల్ మ్యాప్ లేదా వేరే ఇతర వ్యక్తులను నమ్మి వెళ్తే ప్రమాదాల బారిన పడతారని హెచ్చరించారు.



# జేజేఎం నిధులు రూ.2.50కోట్ల పనులకు శంకుస్థాపన



**గోనెగండ్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
గోనెగండ్లలో జలజీవన్ మిషన్ పనుల కింద ఓహెచ్ఆర్ ట్యాంక్,పైపులైన్ పనులకు గాను రూ.2.50కోట్లు విడుదల అయ్యాయి ఆ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి చేపట్టారు.అలాగే బీసీ కాలనీలో వేసిన రోడ్డు లను ఆయన ప్రారంభించారు. గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య లేకుండ చేస్తామని అందుకు గాను రూ.290 కోట్లుతో ప్రతి పాధనలు తయారు చేశామని అన్నారు.గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీటిని మళ్లించి గ్రామాలలో తాగునీటి గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని తెలిపారు.గోనెగండ్లలో శాశ్విత తాగునీటి సమస య ను పరిష్కరించేందుకు గాను జలజీవన్ మిషన్ ద్వార మూడు ఓహెచ్ఆర్ ట్యాంక్ల తోపాటు గ్రామంలోకి కొత్త పైప్లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి కి ఉచితంగా కొళాయిని ఇస్తామన్నారు. గ్రామంలో దాదాపు 1700 కోళాయిలు కొత్తగా కనెక్షన్ చేస్తామని తెలిపారు.దీంతో గ్రామంలో నెలకొన్న తాగేనీటి సమస్య తీరుతుందన్నారు సీఎం చంద్రబాబు రాష్ట్రంలో తాగునీటి సమస్య పరిష్కరించేం దుకు గాను కేంద్ర ప్రభుత్వంను ప్రత్యేకంగా రూ.54వేల కోట్లు ను కేటాయిం చాలని కోరారని అందుకు కేంద్ర పెద్దలు సానుకూ లంగా స్పందించారని తెలిపారు. గతం జగన్ ప్రభుత్వంలో సర్పంచ్ల నిధులను స్వాహ చేసి పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీలకు నిధుల విడుదల అవుతున్నాయని తెలిపారు. వచ్చే వేసవిలో గోనెగండ్లలో తాగునీటి సమస్య లేకుండా చుస్తామని బీవీ హామీ ఇచ్చారు.అనంతరం టీడీపీ కార్యకర్తల ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్,పీఆర్డీఈ చంద్రశేఖర్, పీఆర్ఏఈ శివశంకర్, ఆర్డబ్ల్యుఎస్ఏఈ శ్రీనివాసరెడ్డి,తహశీల్దార్ కుమార స్వామి, ఎంపీడీవో మణిమంజరి, సీఐ గంగాధర్, గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, నజీర్సాహెబ్, తిరుపతయ్య నాయుడు, బేతాళ బడేసాహెబ్, టి.రమేష్నా యుడు. నూరఅహ్మద్,భారతం రహంతుల్లా, షెక్షా వలి, అడ్వకేట్ చంద్రశేఖర్,రాంపురం రఫిక్, రమేష్నాయుడు, ఫకృద్దిన్, రఫి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సొంతగృహం చాలా అవసరం

**– మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:**
ప్రస్తుత సమాజంలో నిరుపేదలకు సొంతగృహం చాలా అవసరమని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శుక్రవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నూతనంగా నిర్మించిన అబ్రహం దంపతుల గృహ ప్రవేశానికి ముఖ్య అథితిగా హాజరయ్యారు.ము ందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి,రిబ్బన్ కత్తిరించి నూతన గృహాన్ని ప్రారంభించారు.అంతకుముందు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఎంఎల్ఏకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,సర్పంచ్ భీమయ్య, దశరథరెడ్డి, ఉపసర్పంచ్ పరమేష్,జనార్ధన్రెడ్డి, కయూన్,ప్రభుదాస్, రాజు, యోబు,మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక బడ్జెట్పై మేధావుల సదస్సు




**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి**
భారతీయజనతాపార్టీ నంద్యాల అధ్యక్షులు అభిరుచిమధు ఆధ్వర్యంలో 2025-26 ఆర్థికసంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన ఆర్థికబడ్జెట్పై శుక్రవారం నంద్యాల రామక్రిష్ణారెడ్డి పిజి కళాశాల ఆడిటోరియంలో మేధావుల సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో బడ్జెట్పై మేధావులు చర్చించి వారి అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాకసత్య నారాయణ, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు, జాతీయకౌన్సిల్ సభ్యులు మేడమురళి, నంద్యాల జిల్లా పార్లమెంటు నాయకులు డా.ఇంటి ఆదినారాయణ, సీనియర్ ఆడిటర్ గోపాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల-రేణిగుంట్ల డెమో రైలు ప్రయాణంలో మార్పులు



**నంద్యాల, పిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల రేణిగుంట్ల డెమో రైలు రాక పోకలు మార్పులు చేసినట్లు దక్షణ మద్య రైల్వే అధికారులు తెలిపారు. అందులో బాగంగా రైలు నంద్యాల నుంచి ఉదయం 6.30నిమిషాలకు బయలు దేరి మద్యహ్నం 12.45గంటలకు రేణిగుంటకు చేరుకునేది.నేటి నుండి ఉదయం 6గంటలకే బయలు దేరి మద్యహ్నము12.30 నిమిషాలకు రేణిగుంట్లకు చేరుకుంటుందని చెప్పారు. తిరుగు ప్రయాణములో రేణిగుంట్లలో మద్యహ్నము 1.5నిమిషాలకు బయలుదేరి రాత్రి 8.40నిమిషాలకు నంద్యాలకు చేరుకుటుందని చెప్పారు. వీటిని ప్రయానికుల గమనించాలని చెప్పారు.

## నగరంలో పకడ్బందిగా పీ4 సర్వే



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో పేదరిక నిర్మూలనేధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్షిప్ (పీ4) సర్వేను నగరంలో పకడ్బందిగా నిర్వహిస్తున్నామని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. నగరంలో 133 సచివాలయ పరిధిలోని 82,628 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉందని శుక్రవారం సాయంత్రం నాటికి 15,197 కుటుంబాల సర్వే పూర్తి అయిందన్నారు. స్వర్ణాంధ్రవిజన్ 2047 కార్యక్రమంలో భాగంగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల ఇంటివద్దకు సచివాలయ సిబ్బంది వచ్చి కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంపాదన, విద్య, వృత్తి, భూములు సాంకేతిక పరికరాలు, విద్యుత్ సౌకర్యం, గ్యాస్ కనెక్షన్, శుద్ధజల వినియోగం, బా ్యంకు ఖాతా ఖర్చులు, ప్రభుత్వం నుండి పొందిన పథకాల వివరాలను సేకరించి పీ4 సర్వేలో నమోదు చేస్తారన్నారు. వాస్తవ సమాచారాన్ని సచివాలయ సిబ్బందికి అందించాలని ఆయన తెలిపారు.

# అర్ధరాత్రి వైద్యశాలలో... రోగులపై సిబ్బందిపై చిందులు వేసిన ఓ వైద్యుడు..!?

: రోగులపై అసభ్యకరంగా మాటల యుద్ధం

: నాకు మళ్లీ ఫోన్కాల్ వస్తే ఉద్యోగంలో నుంచి తొలగించేస్తా

: నా విధి నిర్వహణ ఇలాగే ఉంటుంది..?

: ఇష్టం ఉంటే పనిచేయండి లేకుంటే బదిలీపై వెల్లండి

: అసలు ఆ వైద్యశాలలో అర్ధరాత్రి ఏమి జరిగింది...!

**ఆత్మకూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** ప్రాణం పోయో సమయంలో దేవుని కన్న ముందుగా వైద్యులనే దేవుళ్లుగా బావించే ఈ రోజులో ఓ వైద్యుడు ఆత్మకూరు పట్టణంలో అర్ధరాత్రి వైద్యశాలలో రోగులపై సిబ్బందిపై చిందులు వేసిన సంఘటన చోటు చేసుంది. విధి నిర్వహణలో ఆ వైద్యుడి సేవలు ఎంతో ప్రాముఖ్యంగా ఉండాల్సి ఉంది. అయితే విధి నిర్వహణలో నా విధులు ఇలాగే ఉంటాయి. నాకు మళ్లీ ఫోన్కాల్ చేస్తే ఉద్యోగంలో నుంచి తొలగిస్తాం అంటూ ఏకంగా సిబ్బందిపై రోగులపై మాటల యుద్ధమే జరిగింది. అసలు ఆ వైద్యశాలలో అర్ధరాత్రి ఏమి జరిగింది. అనే విషయం ఎవరికి తెలియదు. కేవలం ప్రాణం మీదికి వచ్చిన రోగులపైన దురుసు ప్రవర్తన వ్యవహరించిన ఆ వైద్యుడు తీరు చూస్తేంటే ఏకంగా రోగులకు ఏమి చేయాలనో అర్థం కావడం లేదు. ఒకవైపు డాక్టరులే దేవుళ్లుగా బావిస్తూ మా ప్రాణాలు కాపాడే దేవుడే మమ్మల్ని చెప్పలేని బాషలో దుర్భాషలతో తీట్ల పురాణం చెప్పడంతో ఎవరికి చెప్పలనో అంతు చిక్కడం లేదు. వీరితో పాటు విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని ఇష్టారాజ్యంగా మాట్లాడడంతో పట్టణంలో మరింత హట్టాపిక్గా మారింది. అందరు వైద్య కుటుంబంలో కలసి కట్టుగా విధులు నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినవారు అవుతారు. కేవలం వైద్య వృత్తిలో ఉండి అర్ధరాత్రి ఆ వైద్యశాలలో సిబ్బందిపై మాట్లాడిన మాటల తీరు మరి ఎక్కడిదాకో వెళ్లిపోనుంది. కేవలం ప్రజారోగ్యం కోసం సేవలు అందించాల్సిన వైద్యులు అర్ధరాత్రి సమయంలో ఫోన్కాల్ చేసే మిమ్మలను సస్పెండ్ చేసి ఈ వైద్యశాలలో లేకుండా చేసే అధికారం నాకే ఉందంటూ హాల్చల్ చేశారు. ఏదిఏమైనప్పటికి ఆ వైద్యుడు వేసిన చిందులకు జిల్లా వైద్యా ఉన్నతాధికారులు చొరవ తీసుకోని విచారణ జరుపుతారా లేక ఆ వైద్యునికి సపోర్టుగా ఉంటారా అనే విషయం వేచి చూద్దాం.

# అక్రమ రిజిస్ట్రేషన్దారుడు అరెస్ట్-రిమాండ్..!

**- వివరాలు వెల్లడించిన టూటౌన్ సీఐ సూర్యమోహన్రావు**

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త;**
పట్టణంలో గత నెలలో మండిగిరి పంచాయతీలో ఉన్న ఎగ్గటి ఈశ్వరప్పకు చెందిన 6.71 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులో పరారైన నిందితుడు గొనెగండ్ల మండలానికి చెందిన చాకలి ఈరన్నను శుక్రవారం టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానిక టూటౌన్ పోలీస్స్టేషన్లో నిందితుడు చాకలి ఈరన్నను మీడియాకు చూపుతూ సీఐ సూర్యమోహన్రావు వివరాలు వెల్లడించారు. ఎగ్గటి ఈశ్వరప్ప బతికున్నన కూడా నకిలీ మరణ, ఫ్యామిలీ సర్టిఫికెట్లు చూపించి ఆముదాల భాస్కర్ తన తండ్రి అని పట్టా చేసుకుని గొనెగండ్ల మండలానికి చెందిన చాకలి ఈరన్నకు రిజిస్ట్రేషన్ చేసిన కేసులో పది మందిపై కేసు నమోదు చేసిన విషయం విధితమే. అందులో సబ్రిజిస్టర్ అజీమియా పరారీలో ఉంటూ బెయిల్ తెచ్చుకున్నాడు. మిగతా ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్కు పంపారు. శుక్రవారం ఆస్పరి రోడ్డులో తిరుగుతున్న చాకలి ఈరన్నను పక్కా సమాచారం మేరకు టూటౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు. వెంటనే సదరు నిందితుడి గ్రామానికి వెళ్లి అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని రిమాండ్కు పంపినట్లు తెలియజేశారు.



## అర్హులైన వారికి రుణాలు అందేనా..

**పాణ్యం,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :** మండలంలో బిసి వర్గాలకు చెందిన వెనుకబడిన వారి ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రుణాలను అందజేయడానికి కృషి చేస్తుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు మండలానికి మొత్తం 55 యూనిట్లు మంజూరు కోసం 674 మంది దరఖాస్తు చేసుకున్నారు దీంతో ఆయా వర్గాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకున్నారు 21వ తేదీ దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత మేరకు ఆయా బ్యాంకర్స్ వారు ఇంటర్వ్యూ నిర్వహించారు గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఖచ్చితమైన నిబంధనలతో అర్హులైన వారి నీ ఎంపిక చేస్తామని బ్యాంక్ అధికారులు తెలిపారు అయితే గతంలో రుణాలు మంజూరు చేసిన అర్హులైన వారికి కాకుండా రాజకీయ నాయకుల అండదండలో ఉన్న వారికి రుణాలు మంజూరు చేశారు దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది ప్రభుత్వధనం వృధా కావడం జరిగింది. ఈసారైనా అర్హులకు అందిస్తారా లేదా రాజకీయ నాయకుల ఒత్తిడికి ప్రాధాన్యం ఇస్తారా అని లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు ఎంపీడీవో వివరణ...... ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ వివరణ కోరగా ప్రభుత్వం నుండి అర్హులైన వారికే రుణాలు ఇవ్వమని కఠినమైన నిబంధనలు ఇస్తారన్నారు బ్యాంక్ అధికారుల సూచన మేరకే తప్పనిసరిగా యూనిట్లు అర్హులైన వారికే అందిస్తామన్నారు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు గురికావడం లేదా సిఫారసు చేయడం జరగలేదని ఆయన తెలిపారు ఒకవేళ యూనిట్ లేని పక్షంలో వారిని వారి పేరు క్యాన్సల్ చేసి వేరే వాళ్లకు ఇచ్చే అవకాశం కూడా ఉందన్నారు

## శిల్పామహిళా సహకార్ మహిళల అభ్యుదయానికి కృషి చేస్తుంది

**-శిల్పానాగినిరెడ్డి**



**నంద్యాల, పిబ్రవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:**
శిల్పా సేవాసమితి మహిళల అభ్యుదయానికి నిరంతరము కృషి చేస్తుందని శిల్పామహిళా సహకార్బ్యాంకు చైర్మన్ శిల్పానాగినిరెడ్డి అన్నారు. శుక్రవారము పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో 160మంది మహిళలకు రూ 24 12000 చెక్కులను నాగినిరెడ్డి అందించారు. ఈసందర్భముగా అమె మాట్లాడెతూ శిల్పా సేవసమితి గత 13సంవత్సరాలుగా మహిళల అభ్యున్నతికి పాటుపడుతుందని చెప్పారు. మహిళల కోసం నిరంతరము పసేవలను అందిస్తున్నామని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు ప్రలతి రూపాయాని సద్వినియోగము చేసుకోవాలని రుణాలు మీ కుటుంబ అబివృద్ధి కొరకు వినియోగించాలని కోరారు. అలాగే మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజము దేశం అబివృద్ధి సాదిస్తుందని తెలిపారు. శిల్పా సేవాసమితి అద్వర్యంలోఅందించే వివిద సేవాకార్యక్రమాలను మహిళలు సద్వినియోగము చేపసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శిల్పా మహిళా సహకర్ బ్యాంకు మేనేజరు హరిలీల, సేవాసమతి మేనేజరు లక్ష్మినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## తిక్కస్వామికి మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

**- వైభవంగా కొనసాగుతున్న తిక్కస్వామి ఉరుసుమహోత్సవాలు**
**- ఈనెల22 నుంచి 24వరకు ప్రత్యేక కార్యక్రమాలు**



**నంద్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్లో వెలసిన హజరత్ సయ్యద్షా తిక్కస్వామికి మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిశోర్రెడ్డి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. తిక్కస్వామి ఉరుసు మహోత్సవం సంద ర్భంగా ముఖ్యఅతిథిగా హాజరుకాగా కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం దర్గాలో మాజీ ఎంఎల్ఏ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈనెల 21నుంచి 24వరకు అత్యంత భక్తిశ్రద్ధ లతో కులమతాలకు అతీతంగా నిర్వహిస్తున్న తిక్కసామి ఉరుసు మహోత్సవంలో భాగంగా ఈనెల 21న శుక్రవారం ఉరుసు మహోత్సవం రాత్రి 7గంటలకు భక్తులకు అన్నదానంతో పాటు రాత్రి కవ్వాలి నిర్వహించారు. 22న రాత్రి 7గంటలకు అన్నదానం, రాత్రి 10గంటలకు పౌరాణిక నాటకప్రదర్శన ఏర్పాటుచేశారు. 23, 24తేదీల్లో జార్తలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని తిక్కస్వామి దర్గా ముందు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, వైకాపా నాయకులు దేశంసుధాకరరెడ్డి, రహంతుల్లా, రసూల్, ఆజాద్, దేవనగర్బాష, జలీల్, పెద్దకబీర్, చిన్నకబీర్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటలెచ్యువల్ విభాగం అధ్యక్షులుగా పెద్దదస్తగిరి నియామకం

**బనగానపల్లె, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ ఇంటలెచ్యువల్(మేధావి) విభాగం అధ్యక్షులుగా కొలిమిగుండ్ల మండల కనకాద్రిపల్లె గ్రామం వైసీపీ నాయకుడు మాజీ సర ్పంచ్ డాక్టర్ పెద్ద దస్తగిరిని వైసీపీ అధిష్ఠానం నియమించింది. శు క్రవారం పెద్ద దస్తగిరి మాజీ ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డిని కలిసి పూలమాలలు, శాలువతో సత్కరించారు. ఈ మేరకు పెద్ద దస్తగిరి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు పదవి అప్పగించిన వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి, సహకరించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంక్షేమ సంఘం అధ ్యక్షులు మరియు బనగానపల్లె నియోజకవర్గ అంగన్వాడీ విభాగం అధ ్యక్షులు కుమ్మరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## డి ఎం అండ్ హెచ్ ఓ కలిసిన నర్సింగ్ అసోసియేషన్



**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఈరోజు మధ్యాహ్నం కర్నూల్ డిఎంఅండ్హెచ్ఓ ను డాక్టర్ పి శాంతికళ ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కలిసి ఈ సందర్భంగా పీహెచ్సీలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు కు వీక్లీ ఆఫ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇవ్వాల్సిన అన్ని అలవెన్సులు మరియు స్టాఫ్ నర్స్ లకి అదనంగా ఐదు రోజుల స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని డిఎంహెచ్వో కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు లీలావతి వైస్ ప్రెసిడెంట్ శాంతిభవాని సెక్రటరీ బంగారి ఈసీ మెంబర్లు సోమేశ్వరి ఉమారాణిలు పాల్గొన్నారు

## నాటు సారాను నిర్మూలిద్దాం.. చేతులు కలపండి

**– కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ ఎం. మంజుల**

**కోడుమూరు,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ః**
రాష్ట్ర వ్యాప్తంగా నాటు సారాను పూర్తి స్థాయిలో నిర్మూలిద్దాం .. చేతులుకలపండని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ ఎం. మంజుల పిలుపునిచ్చారు. జిల్లా ఎక్సైజ్ శాఖా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటు సారా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించామన్నారు. నాటు సారాకు బానిసలుగా మారిన కుటుంబాలు బుగ్గిపాలవుతున్నాయని, చితికిపోయిన ఆ కుటుంబాలల్లో వెలుగునింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నాటు సారాను సమూలంగా రూపుమాపడమే తమ కర్తవ్యమన్నారు. ఈ మేరకు ఇప్పటికే కోడుమూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఏర్పాటు చేసుకున్న నాటు సారా స్థావరాలను గుర్తించామన్నారు. ప్రజారోగ్యాలను దెబ్బతీస్తున్న నాటు సారాను కూకటి వేళ్లతో పెకిలించేందుకు ప్రజల సహకారాలు కూడా అవసరమని, అందుకే ప్రజల సహకారంతో ఈ కార్యక్రమానికి నాంది పలుకుతున్నామన్నారు. వారి భాగస్వామ్యంతో ముందుగా గ్రామ స్థాయి కమిటీలు,మండల స్థాయి కమీటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నాటు సారా వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య వంతం చేస్తూ వారికి అవగాహన కల్పించేందుకు సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకున్న.. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్



**బనగాననపల్లెరూరల్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్, డోన్ ఆర్డీవో నరసింహులు దర్శించుకున్నారు. ఈ మేరకు యాగంటి దేవస్థానంలో దేవస్థానంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పై సమీక్ష నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలోని నందిమండపం వద్ద వారికి యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి శాలు వలు, పూలమాలలతో సత్కరించి శ్రీ స్వామి అమ్మవార్ల ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్స్ తెలుగు బాప్టిస్ట్ చర్చి 10వ వార్షికోత్సవం



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్తః**
రాజీవ్ గృహకల్పలోని కోల్స్ తెలుగు బాప్టిస్ట్ చర్చి వార్షికోత ్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత ్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులందరు సోదరభావంతో జీవించడానికి ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 36వ వార్డు ఇంచార్జి రెడ్డిగారి తిరుమలేశ్వర్రెడ్డి, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ, వార్డునాయకులు ఆనంద్, రామకృష్ణ, చర్చి సంఘ పెద్దలు యోహన్ తదితరులు పాల్గొన్నారు.